# ఆలోచన..ఆవిష్కరణ

■ ట్రిపుల్ ఐటీలో ఆర్ అండ్ డీ షోకేస్ ప్రారంభం ■ విద్యార్థుల మేధస్సుకు అద్దం పట్టిన ప్రయోగ నమూనాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ సీటీపీ అధ్యక్షురాలు కరుణా గోపాల్



యంత్ర పరికరాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

[illegible]

### కొత్త ఆలోచనలకు వేదిక



[illegible]

-శిల్పా, ఎంటెక్ విద్యార్థి

### పరిశోధనలకు ఊతం



[illegible]

-[illegible], బీటెక్ విద్యార్థి

### అత్యవసర పరిస్థితుల్లో...

[illegible]

# సృజనాత్మక సృష్టికర్తలు









సాక్షి Sun, 25 February 2018
epaper.sakshi.com//c/26558247

# ఇక వ్యక్తిగత ఏసీ!

- ఆఫీసుల్లోనూ ఎవరికి వారికే
- విద్యుత్తు ఆదాకు సెన్సర్ సాఫ్ట్‌వేర్
- ఐఐఐటీలో ఆర్‌అండ్‌డీ షోకేస్‌లో వక్తలు

"ఒక రూమ్ చల్లగా ఉండటానికి ఏసీ కావాలి. కానీ, దానిలో ఎక్కువ భాగం వృథా అవుతూ ఉంటుంది. ఇలా వృథా కాకుండా ఒక వ్యక్తి కూర్చునే టేబుల్, ఆ పరిసర ప్రాంతాలు మాత్రమే చల్లబడేలా టెక్నాలజీని అభివృద్ధి చేశాం. ఐటీ ఆఫీసుల్లో చాలామంది వేసవి కాలంలో కూడా స్వెటర్లు వేసుకొని వెళ్తా ఉంటారు.



మాట్లాడుతున్న కరుణా గోహెల్, విశాల్ గార్గ్

దీనికి కారణం రూమంతా అవసరమైన దానికన్నా చల్లబడిపోవటమే. అలా కాకుండా, వ్యక్తిగతంగా రూపొందించిన ఈ టెక్నాలజీతో ఎంతో ప్రయోజనం ఉంటుంది" అని హైదరాబాద్‌లోని ఐఐఐటీలోని బిల్డింగ్ సైన్సెస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశాల్ గార్గ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఐఐఐటీలో ఆర్‌అండ్‌డీ షోకేస్ -2018 శనివారం నుంచి ప్రారంభమైంది. వివిధ రంగాలకు చెందిన 25 పరిశోధనశాలలు తాము అభివృద్ధి చేసిన రకరకాల టెక్నాలజీలను దీనిలో ప్రదర్శిస్తున్నాయి. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగంలో తాము చేస్తున్న పరిశోధనలను విశాల్ వివరించారు. అవసరమైనచోట్ల లైట్లను వేయకుండా విద్యుత్‌ను ఆదా చేసేందుకు తాము కొత్త పద్ధతిని రూపొందించామన్నారు. "దీనిలో ఒక కెమెరా ఉంటుంది. అది ఎప్పటికప్పుడు ఆకాశాన్ని చిత్రాలు తీస్తూ ఉంటుంది. వాటిని మేం రూపొందించిన రేడియన్స్ అనే సాఫ్ట్‌వేర్ విశ్లేషిస్తుంది. దానిని ఓ సెన్సార్‌కు పంపుతుంది. బిల్డింగ్‌లోని కర్టెన్లు, లైట్లను నియంత్రించే శక్తి దానికి ఉంటుంది" అని తెలిపారు. ఈ రెండు టెక్నాలజీలతోపాటు దాదాపు రెండు వేల ఇళ్లను విశ్లేషించే వినూత్న పరిశోధనకు తాము శ్రీకారం చుట్టామని వెల్లడించారు. కాగా, "స్మార్ట్ సిటీ అంటే ఒక పౌరుడి అవసరాల చుట్టూ అల్లుకున్న సేవలతో కూడిన పట్టణం. దీనికి ప్రధానంగా మూడు లక్షణాలు ఉండాలి. వీటిలో మొదటిది, చురుకుగా ఆర్థిక కార్యకలాపాలు జరగడం. రెండోది, పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించకుండా ఉండటం. ఇక మూడోది, పౌరుడికి భాగస్వామ్యం ఉండడం. ఇవన్నీ ఉంటే పౌరుల జీవన ప్రమాణాలు పెరుగుతాయి" అని ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ ప్రెసిడెంట్ డాక్టర్ కరుణా గోహెల్ తెలిపారు. "హైదరాబాద్‌లో లక్షమంది జనాభా పెరిగిందనుకుందాం. ఆ ప్రభావం పర్యావరణంపై ఎలా ఉంటుంది? ట్రాఫిక్‌పై ఎంత ఒత్తిడి పడుతుంది? వంటి అంశాలను విశ్లేషించే టెక్నాలజీ అవసరం. అలాగే, వైజాగ్‌లో నగం ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ అమర్చితే కాలుష్యం ఎంత తగ్గింది? మొదలైన అంశాలను విశ్లేషించి చెప్పగలగాలి" అని ఆమె వివరించారు.

\- స్పెషల్ డెస్క్

ఆంధ్రజ్యోతి Sun, 25 February 2018
epaper.andhrajyothy.com/c/26543272

## టెక్నాలజీకి సృజన తోడైతే

# నూతన ఆవిష్కరణలు

### విద్యార్థుల ప్రతిభకు వేదికైన ఆర్ అండ్ డి షోకేస్





ఆర్అండ్‌డి షోకేస్‌లో వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థినులు, రోబోటిక్ యంత్రం

**రాయదుర్గం, ఫిబ్రవరి24(ఆంధ్రజ్యోతి):** టెక్నాలజీకి సృజనను జోడిస్తే ఊహకందని నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ జరుగుతుందని నిరూపిస్తున్నారు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు. ట్రిపుల్ ఐటీలోని ఆర్ అండ్ డి షోకేస్ వీరి ప్రతిభ ప్రదర్శనకు వేదికయింది. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో శనివారం ఆర్అండ్‌డి షోకేజ్ ప్రారంభమైంది. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఈ షోకేస్‌లో తాము రూపొందించిన నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. విద్యార్థులు తాము రూపొందించిన 250 డెమోలను, పోస్టర్లను, మోడళ్లను ప్రదర్శించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతపురోగతి సాధించినా.. మానవ విలువలు, సంస్కృతికి అనుబంధంగా కలిసి మెలిసి పనిచేస్తేనే సమాజంలో విలువ, మనుగడ ఉంటుందని సెంటర్‌ఫర్ఎగ్జాక్ట్ హ్యూమనిటీస్ విభాగం ప్రతినిధులు ప్రదర్శన ద్వారా చెప్పటం షోకేజ్‌కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ-సాగు పేరుతో రైంతాంగానికి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీని ఉపయోగించి ఎలా లాభసాటి వ్యవసాయం చేయవచ్చో చక్కటి ప్రదర్శన ద్వారా వివరించారు. డ్రోన్ యంత్రాలతో సాగు, ఈ-సాగుతో తక్కువ ఖర్చుతో మేలైన వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ అస్సెస్‌మెంట్‌తో వాతావరణంలో వస్తున్నమార్పులపై చేస్తున్న ప్రయోగాలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



టీఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 15మంది విద్యార్థులను ఈ ఆర్అండ్ షోకెస్ చూసేందుకు వచ్చారు. ఇందులో అనేక కొత్త అంశాలను తెలుసుకునే వీలుకలిగింది. ముఖ్యంగా రోబోటిక్ పనివిధానం, కొత్త యాప్ రూపొందించుకోవడంతో ఈ-సాగు ద్వారా లాభదాయక వ్యవసాయం ఎలా చేయవచ్చో అనేక అంశాలను తెలుసుకున్నారు.
**- కాంతి, టీఎస్ఆర్ఐటీ కళాశాల**

### కొత్త విషయాలకు చక్కటి వేదిక ఇది...

గేమింగ్‌ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు ఆర్అండ్‌షోకేస్‌లో ఎర్త్‌కెక్, బయోసైన్స్‌కు ఐటీ టెక్నాలజీ అనుసంధానం చేయడం ద్వారా కలిగే అనేక ఉపయోగాలను తెలుసుకున్నాం. ఇందులో ప్రదర్శించిన డెమోలతో కొత్త విషయాలు తెలుసుకునేందుకు చక్కటి వేదికయింది. **-భావన, వీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల**

### యాప్ తయారీ ఉపయోగకరం...

టెక్నాలజీని రోజు మనం వాడే పనులకు జోడిస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో తెలిసింది. ఈ ఆర్అండ్‌షోకెస్‌లో ప్రదర్శించిన డెమోలు నాకు ఎంతగానో ఉపయోపడుతాయి. అదేవిధంగా లాంగ్వేజెస్ మార్చుకునే యాప్ తయారీ తమకు ఉపయోగకరంగా ఉంది.
**-ప్రజ్ఞ, సెయింట్ ఇంజనీరింగ్ కళాశాల**

# త్రిపుల్‌ఐటిలో ప్రారంభమైన ఆర్‌అండ్‌డి షోకేస్-2018

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** తగిన ప్రోత్సాహమందిస్తే జాతి గర్వించదగ్గ ఆవిష్కరణలు వెలుగులోకి తెస్తామంటున్నారు త్రిపుల్‌ఐటి విద్యార్థులు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారుచేసిన రోబోలను రైతులకు సాగులో అత్యాధునిక మెలుకువలను తెలిపే నమూనాలను వంటింట్లో మహిళలకు వ్యాయామంతో పాటు పనిచేసిపెట్టే పరికరాలను ప్రదర్శనకు ఉంచి అందరిని ఆకట్టుకుంటున్నారు. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (త్రిపుల్‌ఐటి)లో ఆర్‌అండ్‌డి షోకేస్-2018 పేరిట వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటుచేశారు. ఐటి పరిజ్ఞానంతో సామాన్య మానవునికి ఉపయోగపడే విధంగా రోబోలను తయారుచేసి అద్భుతాలు సృష్టించారు. దాదాపు 259 వైజ్ఞానిక నమూనాలను ఏర్పాటుచేసిన ఈప్రదర్శనలో రోబోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతియేడులాగే ఈయేడాది కూడా విద్యార్థులు నూతన ఆవిష్కరణల ద్వారా తమ ప్రతిభను చాటారు. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ ప్రదర్శనను శనివారం ఉదయం ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ హైదరాబాద్ అధ్యక్షురాలు కరుణా గోపాల్, త్రిపుల్‌ఐటి డైరెక్టర్ పిజె.నారాయణన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ వాసుదేవవర్మ, ప్రోగ్రెసివ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఎండి రమేష్ లోగనాథన్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణా గోపాల్ మాట్లాడుతూ నేడు దేశంలో పట్టణీకరణ పెరుగుతుందని, దీనికి కారణం పట్టణాల్లో లభిస్తున్న మౌలిక వసతులేనన్నారు. గ్రామాలను సైతం స్మార్ట్ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని. స్మార్ట్ సిటీల నిర్మాణం జరుగాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు షోకేస్‌లో ఏర్పాటు చేసిన నమూనాలు అబ్బురపరిచాయి. టెక్నాలజీని ఉపయోగించి సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది



ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన నమూనాలు

పలికారు. టెక్నాలజీ సహాయంతో రైతులకు ఉపయోగపడే పరికరాలు, రోజువారి కార్యక్రమాల్లో మహిళలు ఉపయోగించే పరికరాలను తయారు చేయడంతో పాటు రోబోలతో ఆటలు ఆడించి అబ్బురపరిచారు. రోబోల విన్యాసాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భూకంపాలను తట్టుకునే విధంగా చేపట్టాల్సిన నిర్మాణాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరై ప్రదర్శనలోని నమూనాలను తిలకించారు.

వార్త Sun, 25 February 2018
epaper.vaartha.com//c/26558436

# ట్రిపుల్ ఐటీలో ముగిసిన ఆర్ అండ్ డీ షోకేస్

**రాయదుర్గం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి):** సినీరంగంలో డిజిటల్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని మ్యాజిక్ హవర్ ఫిల్మ్ ఎండి, ప్రొడ్యూసర్ సమీర్ సర్కార్ అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆర్ అండ్ డీ షోకేస్ రెండోరోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో టెక్నాలజీ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న డిజిటల్ టెక్నాలజీ సినిమా రంగంలో ఊహించని ఆవిష్కరణలు చేస్తోందన్నారు. వీటితో పాటు కాంపిటీషనల్ సినిమాటోగ్రఫీ, లైట్స్, కెమెరా, యాక్షన్ ఇన్ ది బ్రైన్ అనే అంశాలపై డాక్టర్ వినీత్ గాంధీ, డాక్టర్ కవిత వేమూరిలు ప్రోత్సాహక ఉపన్యాసాలు ఇచ్చారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో నిర్వహించిన రెండు రోజుల ఆర్అండ్‌డీ షోకేజ్‌లో 259 నమూనా ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.



నమూనాలను వీక్షిస్తున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Mon, 26 February 2018
epaper.andhrajyothy.com//c/26614466